బాల విజ్ఞానం

4. కాంతి కిరణాల స్వభావం

కాంతికిరణాల ప్రవర్తనలన్నిటినీ విశదంగా తెలుసుకోవాలంటే చాలా గణితం అవసరం. వాటి స్వభావాన్ని నిత్యజీవితంలో ఎంత వరకు మనం ప్రత్యక్షంగా వినియోగపరచుకుంటున్నామో, అంత వరకూ మనం ఆ స్వభావాన్ని గురించి తెలుసుకుందాం.

లాంతర్లు, చిమ్నీలూ, ఎలెక్ట్రిక్ బల్బులూ గాజుతో చేస్తారు ఎందుచేత? గాజు గుండా కాంతికిరణాలు స్వేచ్ఛగా ప్రసరిస్తాయి. గాజు వంటి పదార్థాలను కిరణభేద్య పదార్థాలంటారు. ఈ నాడు కిరణభేద్యమైన ప్లాస్టిక్‌ను మనం చూస్తున్నాం.

కాంతికిరణాలు సూటిగా సరళరేఖలలో ప్రసరిస్తాయనే మనం తెలుసుకోవలసిన అతి ముఖ్య విషయం. కాంతికిరణాలు తమ చిత్తం వచ్చినట్లు వంపులు తిరిగినట్లయితే మన కళ్ళు సగం ఎందుకూ పనికి రాకుండా పోతాయి. మనకు ఉత్తరంగా కనపడే వస్తువు ఉత్తరంగానే ఉంటుంది. ఇదే లేకపోతే మనం ఏవస్తువునూ సులువుగా సమీపించలేం, అందుకోలేం

కిరణాలు అద్దంలో ప్రతిఫలించినప్పుడుకూడా సూటిగా అద్దాన్ని తాకే కిరణాలు నేరుగా వెనక్కుతిరిగి వస్తాయి. అందుకే మనం అద్దంముందు నిలబడి మన ముఖాలను చూసుకోగలుగుతున్నాం అలాకాక మనం అద్దానికి ఒకపక్కగా ఉంటే మనకు ఏంకనబడుతుంది? అద్దానికి రెండో పక్కన ఉన్న వస్తువుల ప్రతిబింబాలు కనిపిస్తాయి. ఎందుచేత? ఏటవాలుగా అద్దాన్ని తాకే కిరణాలు ఏటవాలుగా రెండో పక్కకు ప్రతిఫలించబడతాయి.

ఇవన్నీ విశాలురు సులువుగా గ్రహించగల విషయాలే.

అద్దం తనపైపడిన కిరణాలను ప్రతిఫలిస్తుంది. కాని మామూలు గాజుపలక కిరణాలను తనలోనుంచి పోనిస్తుంది, అది కిరణభేద్యమైన వస్తువు. గాజులో నుంచి పోయ్యేటప్పుడు కాంతివేగం కొద్దిగా తగ్గుతుందని అదివరకే తెలుసుకున్నాం. ఈ కారణంచేత కిరణాలు ఏటవాలుగా గాజులోకి పోకినప్పుడు కొద్దిగా పక్కకు వంగుతాయి. ఒక లావుపాటి గాజుపలక వెనక ఒక ఎత్తయిన ఇనపచువ్వను నిలబెట్టండి. ఈ చువ్వ దిగువభాగం గాజు పలకలో నుంచి పైభాగం గాజు పలకమీది నుంచి నేరుగా కనబడేలాగ ఉంచండి. ఇప్పుడు ఒక పక్కకు జరిగి ఆ చువ్వకేసి ఏటవాలుగా చూడండి. చువ్వ పైభాగం విరిగినట్టూ, అద్దంలో నుంచి కనపడేభాగం పైభాగానికి ఎడమై పోయినట్టు కనిపిస్తుంది.

కాంతి కిరణాలను నంచటంలో గాజుకుగల ఈ శక్తిని మన కెందుకు పనికివస్తుందని మీకు సందేహం కలగవచ్చు. ఈ శక్తిని మనం అనేక వందల విధాలుగా ఉపయోగించుకుంటున్నాం.

మీరు లెన్సులను చూసి ఉంటారు. ఫొటోలు తీసే కెమెరాల ముందుభాగంలో ఉండే గాజుముక్కలు లెన్సులు. దృష్టి చెడినవారు కళ్ళద్దాలుగా ఉపయోగించేది లెన్సులు.

సాధారణంగా జెన్సులుచేసే పని ఏమిటంటే కిరణాలన్నిటినీ ఒకేపాయింటు దగ్గిరికి వంచి వాటిని కేంద్రీకరించటం. మీ రెప్పమన్నా లెన్సుతో సూర్యకిరణాలను కేంద్రీకరించి కాగితాలను తగలబెట్టారా? ఇలాటి లెన్సులను కాన్వెక్స్ లెన్సులంటారు. ఇవి మధ్య ఉబ్బుగా ఉండి అంచులు కొంగగా వుంటాయి. ఇంకోరకం లెన్సులు కూడా ఉన్నాయి. వాటి మధ్య భాగంలో పగిలిపోయిఉంటుంది. అంచులు ఉబ్బుగా ఉంటాయి వీటిని కాన్కేవ్ లెన్సులంటారు మనం మొదటివాటిని ఉబ్బు లెన్సులనీ, రెండోవాటిని పొట్ట లెన్సులనీ అందాం.

చేతికెమేరాలలో, సినిమా కెమేరాలలో, సినిమా ప్రొజెక్టర్లలో ఉబ్బు లెన్సులు అవసరం. కొన్నిరకాల దృష్టిదోషాలకు పొట్ట లెన్సులూ, మరికొన్ని రకాల దృష్టిదోషాలకు ఉబ్బు లెన్సులూ వాడతారు.

వీటినిబట్టే మన జీవితాలలో లెన్సులు ఎంతగా ఉపయోగపడుతున్నాయో తెలుస్తుంది.

ఆరోగ్య విషయంగానూ, శాస్త్రపరిజ్ఞానం దృష్ట్యాకూడా లెన్సులు లేకుండా మనకు జరగదు. ఎవరికైనా తీవ్రమైన వ్యాధినస్తే డాక్టరు రోగిరక్తం మరకనుతీసుకుని దాన్ని మైక్రోస్కోపులో పెట్టి పరీక్షిస్తాడు. కంటికి కనబడని సూక్ష్మక్రిములనూ, విషక్రిములనూ, రక్తంలోని కణాలనూ మైక్రోస్కోప్ పెద్దవిచేసి చూపిస్తుంది! ఇది ఎంతోలాభం? రోగి ఫలానా వ్యాధితో బాధపడుతున్నాడని డాక్టరు వెంటనే తెలుసుకుని సరి అయిన చికిత్సచేస్తాడు. రోగం ముదరకముందే అదుపులోకి వస్తుంది.

ఇంక టెలిస్కోపులున్నాయి. అవి దూరపు వస్తువులను దగ్గిరిగా చూపిస్తాయి. మనకంటితో ఆకాశంలో కనబడే నక్షత్రాలు కొద్దివేలు మాత్రమే. కాని ప్రపంచంలో ఉన్న గొప్ప టెలిస్కోపులతో చూస్తేకొన్ని కోట్ల బ్రహ్మాండాలు కనిపిస్తాయి ఒక్కొక్క బ్రహ్మాండంలోనూ అనేక కోట్ల నక్షత్రాలుంటాయి. శాస్త్రవేత్తలు ఆకాశాన్ని పరిశోధించి విశ్వసృష్టి తాలూకు రహస్యాలను తెలుసుకొనటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ టెలిస్కోపుల సహాయంతోనే మనం సమీప గ్రహాలలో ఎలాటి వాతావరణం ఉన్నదీ, అక్కడ ప్రాణులుండే అవకాశం ఉన్నదీ లేనిదీ, మనుషులు వాటిపైకి పోవటానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవలసినదీ తెలుసుకునే ప్రయత్నం చెయ్యగలుగుతున్నారు.

చంద్రుణ్ణి 25 మైళ్ళదూరం నుంచి చూస్తే కనిపించినంత దగ్గిరిగా చూపగల టెలిస్కోపు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఇప్పుడు మనకు అందుబాటులో వున్నదంటే మీరు నమ్మగలరా?

కాంతి తరంగాలు విద్యుదయస్కాంత స్వభావం గలవని శాస్త్రజ్ఞులు గమనించారు. సూక్ష్మాతి సూక్ష్మమైన ఎక్స్ కిరణాలూ, గామా కిరణాలూ, అతి స్థూలమైన రేడియో తరంగాలూ కూడా ఈ జాతికి చెందినవే. రేడియో తరంగాల సహాయంతో ఆకాశాన్ని పరీక్షించే బ్రహ్మాండమైన టెలిస్కోపులు కూడా అనేక దేశాలలో ఉన్నాయి. ఈ టెలిస్కోపులకు లెన్సులు ప్రధానంకాదు. ఈ తరంగాల "ప్రతిధ్వని"ని బట్టి రాడారు సహాయంతో యుద్ధకాలంలో శత్రు విమానాలు ఏ దిక్కునుంచి వస్తున్నాయో ఎంత దూరాన ఉన్నాయో గమనించారు. ఇప్పుడు వాటితో సముద్రం లోతులను సయితం కొలుస్తున్నారు. ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు రాడారు తరంగాలను చంద్రుడి నుంచి ప్రతిబింబించి వెనక్కు తెప్పించి చంద్రుడు భూమికి ఎంత దూరాన ఉన్నదీ సులువుగా అంచనా కట్టారు.

విద్యుదయస్కాంత కిరణాల స్వభావాన్ని మనం అనేక వేల విధాల ఉపయోగిస్తున్నామంటే అతిశయోక్తికాదు.

కోటపెల్లి

వికారాబాద్ తాలూకాకోటపెల్లిలో రెండువందలమంది రైతులు సభ్యులుగా జేరి సంఘాన్ని ఏర్పరచుకున్నారు సంఘస్థాపన సందర్భంలో అత్యుత్సాహంగా ఊరేగింపు, సభ జరుపుకున్నారు

ఉక్కు కవచం

శ్రీ యం. గోపాలరెడ్డి

(గత సంచిక తరువాయి)

"సరే అలాగే పోతాను. ముందు తలవెంట్రుకలు తీసెయ్యాలి. లేకపోతే వాళ్ళు గుర్తుపట్టవచ్చు" అన్నాడు మహావీర్

ఒక దొంగ గుహలోవున్న కత్తి తెచ్చి మహావీర్ తలవెంట్రుకలన్నీ తీసేశాడు. యింకోదొంగ మహావీర్ వొంటినిండా విభూతిపూశాడు. ఇంకోదొంగ జపమాల, చిన్న రాగిచెంబూ గుహలోంచి తెచ్చియిచ్చాడు ఇంకోదొంగ జింక చర్మం తెచ్చియిచ్చాడు మహావీర్ అచ్చం బ్రాహ్మణుడిలా తయారయ్యాడు.

పద్దెనిమిది మంది అనుచరులూ, బయట నిలబడి "సర్దార్‌కు జై" అంటూ జయధ్వానాలు చేశారు. సర్దార్ మహావీర్ గుర్రం ఎక్కాడు. ఎందుకో మళ్ళీదిగి ఒక్కో అడుగేవేసుకుంటూ తన పద్దెనిమిది మంది అనుచరుల వద్ద కొచ్చాడు.

"నా ప్రియమైన స్నేహితులారా! ఈ పది సంవత్సరాల్నుంచి నన్ను మీరు కంటికి రెప్పలా కాపాడారు. మీరు నాయందు చూపిన భక్తి విశ్వాసాలకు నేనెంతో ఆనందిస్తున్నాను. ఇవాళ నేను అతిముఖ్యమైన కార్యం చేసుకురావడానికి ఒంటరిగా బయలుదేరుతున్నాను. నేను మళ్ళా రేపు సూర్యోదయం వరకల్లా మీ ముందు వుంటాను. ఒకవేళ నేను రేపు సూర్యోదయంవరకూ గనక రాలేకపోతే." అంటూ మహావీర్ ఆవేశాడు.

"అదేంటి సర్దార్! అలా మాట్లాడతారు. రేపు సూర్యోదయం వరకల్లా మీరు రాకపోతే, మేమంతా అశ్వరీపురం కోటను నాశనంచేసి మిమ్మల్ని రక్షించుకుంటాం" అన్నారు దొంగలంతా ఒక్కసారే.

"నేను మిమ్మల్నందర్నీ ఒక్కటే ఒక్కకోర్కె కోరుతున్నాను. నేరవేరుస్తాను అని మీరంతా ప్రమాణం చెయ్యండి" అన్నాడు మహావీర్. దొంగలంతా ఆశ్చర్యంతో తమ సర్దార్ వైపు చూస్తూ ఏవాళే వింతిగా మాట్లాడుతున్నాడేంటీ అనుకుంటూ అలానే ప్రమాణాలు చేశారు.

"నేను గనక రేపు సూర్యోదయంలోపల రాకపోయేట్లయితే నా ప్రాణాలు పోయాయని మీరంతా భావించాలి. మన గుహలో వున్న నగలూ, రత్నాలు, డబ్బూ అంతా బీదలకు దానం చేసెయ్యండి. కానీ మీరు అందులోంచి ఒక్క నాణెంకూడా ముట్టుకోవద్దు. దొంగతనం మానెయ్యండి. ఈ కొండగుహవైపు పొరపాటుగానైనా రావద్దు. ఇకనుంచి మీరు మీ స్వంత కష్టంమీద బ్రతికండి" అన్నాడు మహావీర్. మహావీర్ కళ్ళలో కన్నీరునిండింది. సర్దార్ కళ్ళల్లోనీళ్ళుచూడగానే దొంగలందరికీకూడా కళ్ళు చెమ్మగిల్లాయి. మహావీర్ ఒక్కొక్కదొంగనే తిరిగితీరా ఆలింగనంచేసుకున్నాడు. దొంగలంతా సర్దార్ పాదాలకు నమస్కరించారు. సర్దార్ కన్నీళ్లు తుడుచుకుంటూ గుర్రాన్ని అదిలించాడు గుర్రంకొండ దారిన దూసుకుపోసాగింది. పద్దెనిమిది మంది దొంగలూ సర్దార్ కనుమరుగయ్యేంతవరకూ చేతులెత్తి నమస్కరించారు.

మహావీర్ గుర్రాన్ని పట్టణం పొలిమేరల్లో ఆపి, ఏవేవో మంత్రాలు చదువుకుంటూ పట్టణంలో నడవసాగాడు. కోటద్వారంవరకూవచ్చాడు. ఒకసారి భటులవైపుచూసి, లోపలకు పోబోయాడు. "స్వామీ లోపలకు పోవడానికి వీల్లేదు రాజాజ్ఞ" అన్నాడొక భటుడు. "ఓరి వెర్రి మొగవాడా నేను మహాదేవశాస్త్రినిరా. వెళ్లి రాజుగారితో చెప్పు నేనొచ్చానని" అన్నాడు మహాదేవశాస్త్రి వేషంలోవున్న మహావీర్.

ఇద్దరు భటుల్ని ఎంత బ్రతిమాలుకున్నా వాళ్ళు లోపలకు పోనిస్తలేదు. మహావీర్‌కు కోపం ఎక్కువయింది. వాళ్ళిద్దర్నీ మెత్తగా తందామనుకున్నాడు. కానీ తాను సామవేషంలోవున్న బ్రాహ్మణుడు అని గుర్తుకు తెచ్చుకుని మౌనంగా వున్నాడు.

"ఏంటండీ మిమ్మల్ని బయటవుంచారే. 'ఏరా మీకు బుద్ధిలేదూ బ్రాహ్మణుల్ని యిలా చేస్తారా' అంటూ ఒక అరవైసంవత్సరాల వృద్ధుడు అక్కడికొచ్చాడు. భటులిద్దరూ తలలు వంచుకున్నారు.

"రండి నాతెంట" అంటూ ఆ వృద్ధుడు మహావీర్‌ను కోటలోకి వెంటబెట్టుకెళ్ళాడు.

"నీ పేరేంటి నాయనా" అన్నాడు ఆ వృద్ధుడు.

"నా పేరు మహాదేవశాస్త్రి వాతయ్యా దేవుళ్ళా సమయానికొచ్చారు. అయ్యిదు వెర్రిమానవులు నన్ను లోపలకు రానివ్వడంలేదు. మీకు కోటలో ఏపనన్నా పురోగమా? మీ పేరేంటి?" అన్నాడు మహావీర్.

"అబ్బాయ్ నాపేరు భైరవశాస్త్రి. ఇక్కడ కొలువులో వున్నాను" అన్నాడు ఆవృద్ధుడు. భైరవశాస్త్రి తల వెంట్రుకలు పూర్తిగా తెల్లబడ్డాయి. గడ్డం, మీసాలు గుబురుగా పెరిగాయి. చేతులో ఒకకర్ర. బాగావృద్ధు కావడాన వంగిగదుస్తాడు.

"తాతగారూ మీరు గనక నాకు యిక్కడ కోటలో ఏదన్నా చిన్నపని యిప్పించారంటే మీమేలు ఈ జన్మలో మర్చిపోలేను" అంటూ మహాదేవశాస్త్రి వినయంగా నమస్కరించారు.

"నాయనా తప్పకుండా రాజుగారితో చెప్పి నీకు ఏదన్నా కొలువు యిప్పిస్తాను" అన్నాడు భైరవశాస్త్రి.

ఇద్దరూ మహారాజు వద్దకొచ్చారు. ఇద్దరూ మహారాజుకు నమస్కరించారు. "మహారాజా ఈయన పేరు మహాదేవశాస్త్రి. నా ప్రియమిత్రుడు. పౌరోహిత్యంలో చాలకాలం నుండి అనుభవంవుంది. ఏలాగియీవా యితనికి మీరు చిన్న వుద్యోగం యివ్వాలి" అన్నాడు భైరవశాస్త్రి. మహారాజు వుద్యోగం ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. కోటలోనే చిన్న గదియిచ్చి మహాదేవశాస్త్రిని అందులోనే వుండిపొమ్మన్నాడు. మహాదేవశాస్త్రి సరేనని వొప్పుకున్నాడు. మహాదేవశాస్త్రి రూపంలో వున్న మహావీర్ అర్ధరాత్రి వరకూ ఆ గదిలో కడిపాడు. సరిగ్గా అర్ధరాత్రికి లేచి, జింకచర్మంలో తను చుట్టిపెట్టిన కత్తి తీసుకుని మహారాజు శయనమందిరంవైపుకు అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళాడు.

మహారాజు హంసతూలికా తల్పంపై గాఢంగా నిద్రిస్తున్నాడు. మహావీర్ తన చేతులోవున్న కత్తిని మహారాజు హృదయానికి ఆనించి నెమ్మదిగా నొక్కాడు. మహారాజు ఉలిక్కిపడి లేచి "నువ్వా మహాదేవశాస్త్రీ" అన్నాడు ఆశ్చర్యంగా.

"నేనే కానీ నాపేరు మహావీర్! నేనిక్కడి కెందుకొచ్చానో మీకు తెల్సుకుంటాను" అన్నాడు మహావీర్.

"మహావీరంటే నువ్వేనా, మరి మా కోటలోకి జేనికొచ్చావ్" అన్నాడు మహారాజు గజగజ వణుకుతూ.

"తాళాలు యిటివ్వండి. ఉక్కుకవచం వాచిపెట్టిన గది తాళాలు మర్యాదగా నా చేతి కివ్వండి లేకపోతే ఈ కత్తి మీ గుండె నెత్తురు రుచి చూస్తుంది.. జాగ్రత్త" అంటూ మహావీర్ కుడి చెయ్యి చూపాడు. మహారాజు దిక్కులు చూశారు - ఎవరైనా భటులు కనపడతారేమో నని ఎవరూ కనపడకపోయేసరికి నిరాశగా పడుపుకింద వున్న తాళాలగుత్తి మహావీర్ చేతిలో పెట్టి "ఈ తాళం చెవి" అంటూ ఉక్కు కవచం వున్న గది తాళం చెవి చూపాడు. "సరే" అంటూ మహావీర్ తాళాలగుత్తి అందుకుని మహారాజు నోట్లో గుడ్డలు కుక్కాడు. కాళ్ళు-చేతులు కట్టేసి గదిలోంచి బయట కొచ్చాడు. గదులన్నీ వెతుక్కుంటూ ఉక్కు కవచం వున్న గదిలో ప్రవేశించాడు.

ఒక మూలకు గోడకు ఆనించివున్న ఉక్కుకవచాన్ని చూసి ఆనందంతో నా వుక్కు కవచం అంటు వెద్దాగా కౌగిలించాడు. వుక్కుకవచాన్ని చేతపట్టుకున్నాడో తేడో మహావీర్ తలపై కర్రజెబ్బ పడింది. మహావీర్ వెల్లికిలా క్రిందపడి ఎదురుగా నిలబడివున్న వ్యక్తివైపు చూసి "నువ్వా భైరవశాస్త్రీ" అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును కానీ నాపేరు రుద్రపాలుడు" అంటూ భైరవశాస్త్రి తలపై వున్న తెల్లవెంట్రుకలూడీసి తీసేశాడు అతికించుకున్న తెల్లగడ్డం మీసాలు తీసేశాడు.

"రుద్రపాలుడంటే నువ్వా? భైరవశాస్త్రి వేషంలో మోసం చేసింది నువ్వా" అంటూ కోపంగా మహావీర్ లేచాడు.

"తుల్లన్న పేరుతో నీవద్ద పనిచేసింది కూడా నేనే" అంటూ రుద్రపాలుడు గోడకు తగిలించబడివున్న రెండు విచ్చుకత్తుల్ని 'సర్' మని లాగి మహావీర్ వైపుకు ఒక కత్తి విసిరాడు. మహావీర్ కత్తి అందుకున్నాడు. ఇద్దరూ యుద్ధం చేయసాగారు.

"సర్దార్‌గారు పొడం జోడుగుండు చేయించుకున్నారట్లుంది" అన్నాడు రుద్రపాలుడు హేళనగా. అగ్నిలో అజ్జాపోసినట్లు మహావీర్ రెచ్చిపోయాడు. మహావీర్ నేర్పుగా కత్తి తిప్పుతూ, రుద్రపాలుడి భుజంలో పొడిచాడు. రక్తంతో రుద్రపాలుడి బట్టలన్నీ తడిసిపోయాయి. కత్తుల చప్పుడు విని భటులూ, మహారాజూ అంతా పరుగెత్తుకొచ్చారు. ఇద్దరి మధ్యా యుద్ధం మహా భయంకరంగా రగుతుంది. మహావీర్ నేర్పుగా రుద్రపాలుడి చేతిలోవున్న కత్తిని ఎగరగొట్టాడు. కత్తి ఖంగుమంటూ గదిలో ఒక మూలకు పడింది.

చేతిలోవున్న కత్తి ఎగిరిపోగానే రుద్రపాలుడు, క్రిందపడివున్న కొరడా అందుకున్నాడు. మహావీర్ కూడా తన చేతులోవున్న కత్తి అవతలకు విసిరేసి తనుకూడా ఒక కొరడాతీసుకున్నాడు. ఇద్దరూ కొరడాలతో యుద్ధం చేయసాగారు. రుద్రపాలుడు నేర్పుగా తన కొరడాలో మహావీర్ కాళ్ళకు బంధం వేసిలాగాడు. మహావీర్ దబీమంటూ క్రిందపడ్డాడు. చేతులోవున్న కొరడా పట్టుతప్పి పక్కన పడింది.

వెంటనే భటులు మహావీర్‌ను వుక్కు గొలుసులతో బంధించారు. రాజవైద్యుడు వచ్చి రుద్రపాలుడి భుజంలో తగిలిన గాయానికి కట్టు కట్టాడు. రుద్రపాలుడి బట్టలన్నీ చినిగిపోయాయి.

* * *

మర్నాడు నిండుకొలువులో ఖైదీ మహావీర్‌ను ప్రవేశపెట్టారు మహావీర్ చొక్కా అంతా నల్లగా వుంది. మహారాజుకు వైదీని చూస్తుంటే అదోవిధమైన అభిమానం కలగసాగింది.

"అతనికి కట్టిన ఉక్కుగొలుసులు విప్పేయండి" అన్నాడు మహారాజు. భటులు అలానే చేశారు.

మహారాజు ప్రక్కనే అతనికుమార్తె యశోద కూర్చుని వుంది. ఇంకో ప్రక్కన రుద్రపాలుడు కూర్చుని వున్నాడు.

"మహారాజా! ఈ గజదొంగను శిక్షించబోయే ముందు నేను రెండు విషయాలు చెప్తాను" అంటూ రుద్రపాలుడు లేచాడు. సభలో నిశ్శబ్దం నిండుకుంది. అంతా రుద్రపాలుడి వైపే చూడసాగారు.

"మహారాజా ఈ మహావీర్ అసలుపేరు గజదొంగ ఒక మహారాజు కుమారుడుండే మీ కందరికీ ఆశ్చర్యం కలగవచ్చు" అన్నాడు రుద్రపాలుడు.

సభలో గుసగుసలు బయలుదేరాయి.

"ఈ గజదొంగ ఒక మహారాజు కొడుకా" అన్నాడు మహారాజు అమితాశ్చర్యంగా.

"అవును మహారాజా! ఈ గజదొంగ అసలుపేరు మహేంద్ర. ఈతనితండ్రి గాండీవి నగరానికి మహారాజు" అన్నాడు రుద్రపాలుడు.

ప్రజలంతా ఆశ్చర్యపోయారు. మహారాజు పృథుతప్పి సింహాసనంపైనే పడిపోయాడు. నేనా పతి పరుగెత్తుకుంటూవెళ్ళి రాజవైద్యుణ్ణి తీసుకొచ్చాడు. రాజవైద్యుడు మహారాజు నాడిచూసి "సరేలేదు. హఠాత్తుగా ఏదో విషయాన్ని విని స్పృహతప్పారు" అంటూ కొంచెం నీళ్ళు మహారాజు ముఖాన చల్లాడు.

మహారాజు నెమ్మదిగా కళ్ళు తెరిచి సభలో కూర్చున్న మంత్రుల వైపూ, ప్రజలవైపూ చూసి లేచి నిలబడ్డాడు

"మహారాజా దయచేసి మీరు మాట్లాడవద్దు. మీ ఆరోగ్యం దెబ్బతింటుంది" అన్నాడు రాజవైద్యుడు కంగారుగా.

మహారాజు ఆ మాటలు లెక్కపెట్టకుండా చెప్పడం మొదలు పెట్టాడు.

"ప్రియమైన పౌరులారా! యిప్పుడు మీరంతా ఈగజదొంగ ఎవరో తెల్సుకోగలిగారనుకుంటాను. ఈ గజదొంగ నా కుమారుడే. పదేళ్ళక్రితం నేను గాండీవి నగరం మహారాజును. కానీ గాండీవి నగరం శత్రురాజుల పరం కాగానే నేనూ, మహారాణీ, నా కుమార్తె యశోద అడవుల్లో తలదాచుకున్నాం విదుసంవత్సరాల క్రితంకొంతవైన్యాన్ని ప్రోగుచేసుకొని అశ్వనీపురాన్ని స్వాధీనం చేసుకుని పరిపాలిస్తున్నాం సంగతి మీకందరికీ తెలిసిందే" అంటూ మహారాజు కూర్చున్నారు. అందరి ముఖాలలో ఆశ్చర్యం కనిపించింది.

మహావీర్ తన మొలలోంచి చిన్న బాకు తీసి ఆమాంతం హృదయంలో పొడుచుకుని "నాన్నా" అంటూ నేలకూలాడు.

మహారాజు ఒకసారి తన కొడుకు వైపు చూసి, గిరుక్కున తల అటువైపు తిప్పుకుని కన్నీరు కార్చాడు. యశోద "అన్నయ్యా" అంటూ లేచి సభలో మహావీర్ పడివున్నచోటకు పరుగెత్తబోయింది. మహారాజు కుడి కుడిచేతిని పట్టుకుని ఆపి "ఆగు-దొంగ నీఅన్నయ్య కాదు తల్లీ ... నీ అన్నయ్య కాదు" అన్నాడు గద్గదకంఠంతో.

మహావీర్ తలెత్తి తండ్రి కూర్చున్న సింహాసనంవైపుచూశాడు. అతని కళ్లల్లో నీళ్ళుతిండాయి.

"నాన్నా-మానవుడు తనవద్దవున్న శక్తుల్ని ఒక్కొక్కసారి దుర్వినియోగపరచుకుంటాడు. ఆరోజు స్నేహితులతోపాటు నేను కీకారణ్యాన్ని, అదృష్టవశాత్తు నాకు వుక్కు కవచం లభించింది. ఈ వుక్కు కవచంతో అంతులేని ధనం సంపాదించాలనుకున్నాను. నాలోవున్న నీచబుద్ధివల్ల నేరాలకు గజదొంగగా తయారయ్యాను. దొంగతనంలోపడి మీవిషయమే మర్చిపోయాను. అమ్మ ఎక్కడ? నన్ను మీరిద్దరూ క్షమించండి. చెల్లీ ఒక్కసారి నా దగ్గరకు "అంటూ మహావీర్ తలప్రక్కకు వాల్చేశాడు.

మహారాజు ఆపుకోలేని పుత్రవాత్సల్యంతో సింహాసనంపర్దనుండి కుమారుడు పడివున్న చోటికి పరుగెత్తుకుంటూ వచ్చాడు.

యశోదకూడా అన్నయ్యమీదపడి బలబల ఏడ్చింది. మహారాజు చాలా దుఃఖించాడు.

వాళ్ళ దుఃఖం చూస్తుంటే రుద్రపాలుడికూడా కళ్ళవెంట నీళ్లు తిరిగాయి. తర్వాత రాజాలాంఛనాలతో మహావీర్ శవం దహనం చేయబడింది

కొంత సైన్యం వెంటబెట్టుకొని రుద్రపాల్ కొండవైపుకు వెళ్ళాడు గుహలన్నీ ఖాళీగా వున్నాయి. ధనం, నగల గదులుకూడా ఖాళీగావున్నాయి. దొంగలందరూ అక్కణ్ణుంచి మకాం ఎత్తివేశారని రుద్రపాలుడు అనుకున్నాడు.

రుద్రపాలుడు మళ్ళీ అశ్వనీపురానికి తిరిగివచ్చాడు. మహారాజు అనుమతిమీద వుక్కు కవచాన్ని తీసుకెళ్ళి సముద్రంలో విసిరేసివచ్చాడు. ఆ ఉక్కు కవచంవల్లనే తనకొడుకు తనకు దక్కలేదనే కసికొద్దీ వుక్కుకవచాన్ని మహారాజు నాశనం చేయించాడు.

ఒకశుభ ముహూర్తాన, రుద్రపాలుడికీ యశోదకూ వైభవంగా వివాహం జరిగింది వివాహానికి, భీమపురం నుంచి రుద్రపాలుడి తలిదండ్రులు వచ్చారు.

కొడుకునూ, కోడలినీ చూసి వాళ్ళిద్దరూ పులకించారు.

(సమాప్తం)

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి 'రాజులయుసింహ' లో రంజన్, రాజులోవన

రష్యన్ సాహిత్యం

(తరువాయి)

క్రైంచి భాషా శాస్త్రజ్ఞులయింది. సంపన్నులు క్రైంచి గ్రంథ పఠనం నుండి క్రైంచి భాషలకు స్వీకరించగలిగారు. వాటి పట్టుబుయూరక్ సాహిత్య పోరణి ప్రాచీన గ్రీక్ రోమన్ కళాకవిత్వ సాంప్రదాయాలకు మనస్పృగించి, పురాణితిహాసాలను పునరుద్ధరించి, వాటి చట్రానికి లోబడిన నూతన కళా సృష్టించడమైయుండెడిది. దీనినే క్లాసిసం అనేవారు. క్రైంచి క్లాసిక్ రష్యా సాహిత్యంలో చొరబడింది. గ్రీక్ లాటిన్ గ్రంథానువాదాలు రష్యన్ భాషలో రాసారినవి. ఎంతసేపటికీ మర్కటీకరణలతో నిండిపోతూ, రష్యన్ సాహిత్యం స్వీయ సృజనాశక్తిని కోల్పోతుందా అనిపించేటంతదాన్ స్థితికి దిగజారింది. ఈ అనర్థకానుకరణను సుమారోకోవ్ (1718-1777) ప్రతిఘటించుటతో దీటి మోజు సన్నగించి రష్యన్ జీవిత చిత్రణ లేని రచనలపట్ల సాదరభావం పట్టనైంది.

డెర్జవిన్

కవిత్వ భాషను సరళ సుందరమ సులభసల్లలితమూ అయ్యేటట్లు చేసిన ఘనతమొదటడెర్జవిన్ (1743-1816)కు చెందుతుంది. రష్యన్ జాతీయులను తొలిసారిగా కావ్యాలలో వాడి అభావయొక్క సంగీత గుణాలను ప్రదర్శించగలిగాడతడు. సంపన్నవర్గ ప్రభుత్వాధిపతిని అయితేనేమి, "భువిని కంపింపజేయుదెబ్బ్యాస్టిలు, దివినిభాధింపనేయు అన్యాయాలు" చేస్తున్న వారికి నీతి గరుపచూశాడు.

రేడిష్‌చెవ్

ఈ సమయానికే, యూరపు భావజీవితగతి నంతటిని మార్చగలిగిన భూకంపంవంటి క్రైంచి విప్లవం సంభవిల్లింది. అది సాంఘిక విప్లవమేగాక, భావవిప్లవంకూడా. భూస్వామ్యవ్యవస్థపై తాత్కాలిక ప్రచండ పరశువు ఆ వ్యవస్థ నాశ్రయించి యుండిన భావాలపైకూడా పడింది. ఇంతవరకు క్రైంచి నాజూకులకు మోజుపడియుండిన రష్యన్ పాలకవర్గం యిప్పుడు క్రైంచి భావపటిరను రుచి చూడకలిగింది. 'క్రైంచిప్లేగు'ను తన దేశపు వాకిట కడనే నిరోధించకుంటే, పన్న వాలకు రోగం తగిలి ప్రళోపించితే తనకు మనుగడే వుండబోదని గ్రహించింది. కాని చదువు కలిగి వుండిన వారే వరకే "క్రైంచి" అభిప్రాయాలకు వశ్యులైపోయారు. చదివే అవకాశాలుండిన వారు పిరికిలవారే కనక, యీ అభిప్రాయాలుండిన సంపన్న కుటుంబీకులు చలింపసాగారు. అధ్యుదయకు కాములు కరుగుకారణాభిలాషులు స్వదేశలాభాలకు సైరింపిరోదులు విన సంస్థయుతక మందలిలో రేడిష్‌చెవ్ విగ్రాణ్యుడ్డి. వారి భావాలను పలికే నాలుకగా, ప్రచారంచేసే బాకాగాతియారైనాడు పాఠశాలలందు, కళాశాలలందు కూడ విప్లవ భావాల తుగుచ్చ నాశిని లీప్‌జిగ్ విశ్వవిద్యాలయ గడ చదువు ముగించి రష్యాతిరిగిచ్చిన రేడిష్‌చెవ్ క్రైంచి విప్లవ మేధావులు కావ్యాల నువదించ సాగారు 1790 లో "పీటర్స్ బర్గ్‌నుంచి మాస్కోకు ప్రయాణం" అనే గ్రంథంలో, భూదాస్య విధానపు దుష్ఫలితాలను భూస్వాముల క్రూరత్వాలను చిత్రించేసరికి, 'నుండిపడ "పీడిని పదివురికంటా లెక్కించినా తప్పుతే"దని కేథరిన్ సామ్రాజ్ఞి నృత్యుదండన విధించింది. కాని తర్వాత దయదలచి, సైబీరియాలో ఏడేళ్ళప్రవాస జీవితశిక్ష నమలు రిపింది. సామ్రాజ్ఞి ఆజ్ఞమేరకు యితని గ్రంథం మంటలపాలయింది.

నోవికోవ్

భూస్వాములు, మతాధికారుల నిరంకుశప్రవర్తనను చూసి అసహ్యపడిన మధ్యతరగతి మేధావులు కొందరు "స్వతంత్ర భావుకులు" (Free Thinkers) అని పేరు పెట్టుకొని పాఠశాలలు, ముద్రణాలయాలు, ప్రచురణసంస్థలు నెలకొల్పుకొంటూ వచ్చారు. వారిలో నికోలయ్ నోవికోవ్ ఒకడు. యూరోప్రాసిన గ్రంథాలెనిమిదింటిని, హోల్బేర్ వ్రాసిన వాటిని పదునాల్గింటిని, దీదిరా వ్రాసినవి రెండింటిని ప్రచురించటమేకాక ఒక వ్యంగ్య పత్రికను నెలకొల్పి మితవాద తత్వాన్ని, ప్రభువర్గపు గర్వాన్ని, మూఢత్వాన్ని, భావదాస్యాన్ని ప్రభుత్వ విధానములోని అవినీతిని అపహాస్యంచాడు, ఖండించాడు, పన్నులపాలు చేశాడు రేడిష్‌చెవ్ భయంకర రచనా ధోరణికంటే నోవికోవ్ ఎక్కువ సక్రమపు తృణీకారధోరణి సామ్రాజ్ఞికి కంటకప్రాయమైంది. నోవికోవ్ బందీశాలా, అతని స్థిరచరాస్తులు స్వాధీనమయినవి సుమారు పుల్లైన ఈత్యాదికి జీవనులు స్వేచ్ఛకొరకు బలి అయ్యారు. కనకనే ప్రజలమైనవారి సుహృదాశయము ముందు తగాలవారికి ప్రభుతార అయింది. మహాబోధ అయింది చెరలలోను ప్రవాస శిబిరాలలోను పురికంబాల సరుక్షణుండు బాధలందు, జాతీయ రచనా సంప్రదాయాన్ని సమర్థవంతంగా ప్రతి